## స్ట్రింగ్ మెటావర్స్ ఆకర్షణీయం

హైదరాబాద్, నవంబర్ 12: ప్రముఖ టెక్నాలజీ సంస్థ స్ట్రింగ్ మెటావర్స్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.137.82 కోట్ల ఆదాయంపై రూ.12.13 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో సంతోష్ అల్లూరి మాట్లాడుతూ..కృత్రిమ మేధస్సు, బ్లాక్‌చెయిన్ కామర్స్ విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో వచ్చేమూడేండ్లకాలంలో 100 శాతం వరకు వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా టెక్నాలాజికల్ అడ్వాన్స్‌మెంట్స్, వ్యూహాత్మక భాగస్వాములతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సంస్థకు అంతర్జాతీయంగా 20 లక్షల మంది యాక్టివ్ గేమింగ్ యూజర్లు ఉన్నారు.

## నాట్కో లాభం 676 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 12: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను రూ.676 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది నాట్కో ఫార్మా. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.369 కోట్లతో పోలిస్తే 83 శాతం వృద్ధిని కనబరిచింది. అమ్మకాలు భారీగా పుంజుకోవడం వల్లనే లాభాల్లో భారీ వృద్ధి నమోదైందని కంపెనీ వర్గాలు వెల్లడించారు. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.1,031 కోట్ల నుంచి రూ.1,371 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.1.5 మధ్యంతర డివిడెండ్‌ను బోర్డు ప్రతిపాదించింది. ఈసారి డివిడెండ్ ప్రకటించడం ఇది రెండోసారి కావడం విశేషం.


# ద్రవ్యోల్బణం దడ.. దడ..

### అక్టోబర్‌లో 14 నెలల గరిష్ఠంగా నమోదు • ఏకంగా 6.21 శాతానికి చేరిక
### ఆర్బీఐ లిమిట్ దాటేసిన ధరల సూచీ • కొండెక్కిన ఆహారోత్పత్తులే కారణం

న్యూఢిల్లీ, నవంబర్ 12: ద్రవ్యోల్బణం దడ పుట్టిస్తున్నది. గత నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 14 నెలల గరిష్ఠ స్థాయిని తాకింది మరి. మంగళవారం జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) విడుదల చేసిన వివరాల ప్రకారం అక్టోబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.21 శాతంగా నమోదైంది. నిరుడు ఆగస్టులో 6.83 శాతంగా ఉండగా.. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి దరిదాపుల్లో గణాంకాలు ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రిటైల్ ఇన్‌ఫ్లేషన్ కట్టడికి పెట్టుకున్న గరిష్ఠ సహన పరిమితి (6 శాతం)నీ తాజా గణాంకాలు దాటేశాయి. నిజానికి గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఆర్బీఐ నిర్దేశించుకున్న 6 శాతంలోపే ద్రవ్యోల్బణం గణాంకాలు నమోదయ్యాయి. కానీ గత నెల మాత్రం ఆ హద్దు చెరిగిపోయింది. ఇక ఈ ఏడాది సెప్టెంబర్‌లో 5.49 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నిరుడు అక్టోబర్‌లో 4.87 శాతంగానే ఉన్నది.

#### ఇదీ సంగతి..

అక్టోబర్‌లో కూరగాయలు, పండ్లు, వంట నూనెలు, ఇతర కొవ్వు పదార్థాల ధరలు బాగా పెరిగినట్టు తాజా గణాంకాల్లో తేటతెల్లమైంది. అంతకుముందు 3 నెలల నుంచే ఈ సెగ కనిపిస్తున్నా.. సంబంధిత ప్రభుత్వ వర్గాల చర్యల లేమితో తీవ్రత పెరుగుతూపోయింది. అయితే పప్పుధాన్యాలు, గుడ్లు, చెక్కెర, ఇతర తీపి పదార్థాలు, మసాలా దినుసుల ధరలు తగ్గుముఖం పట్టినా ప్రయోజనం లేకపోయింది. ప్రస్తుతం కిలో కూరగాయల ధర రకాన్నిబట్టి రూ.60-90 పలుకుతున్నది. పండ్ల ధరలు కిలో రూ.150-300 ఉండగా, ఆయిల్ ప్యాకెట్లు రూ.120-150 లేనిదే రావడం లేదు. ఇక కిలో చికెన్ రూ.250కి అమ్ముతుండగా, డజను గుడ్లు రూ.70 పెట్టి కొనాలి. అన్ని రకాల పప్పుధాన్యాల ధరలు సైతం బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.120-180 మధ్యే ఉన్నాయి.



గడిచిన ఏడాది కాలంలో ద్రవ్యోల్బణం ముఖచిత్రం

#### వడ్డీరేట్ల కోతలు లేనట్టేనా..

చాలాకాలం తర్వాత ఆర్బీఐ తమ ద్రవ్య విధానాన్ని కఠినం నుంచి న్యూట్రల్‌కు గత నెల్లోనే మార్చింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లు ఇకపై తగ్గే అవకాశాలు న్నాయని అటు వ్యాపార, పారిశ్రామిక వర్గాలు, ఇటు రుణగ్రహీతలు సంబురపడ్డారు. కానీ తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు ఈ ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. డిసెంబర్‌లో జరిగే ద్రవ్యసమీక్షలోనూ రెపోరేటు యథాతథంగానే ఉండేలా ఉన్నది. లేదంటే పెరిగేందుకూ ఆస్కారముందన్న అంచనాలు వినిపిస్తుండటం గమనార్హం.

#### కోలుకున్న పారిశ్రామికోత్పత్తి?

ఈ ఏడాది సెప్టెంబర్‌లో దేశీయ పారిశ్రామికోత్పత్తి వృద్ధి 3.1 శాతానికి పెరిగింది. అంతకుముందు నెల ఆగస్టులో ఇది మైనస్ 0.1 శాతానికే పరిమితమైంది. అయితే గనులు, తయారీ, విద్యుదుత్పత్తి రంగాల్లో మెరుగైన కార్యకలాపాలు పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)ని పెంచాయని జాతీయ గణాంకాల కార్యాలయం తెలిపింది. కానీ ఈ జోష్ రాబోయే నెలల్లోనూ కొనసాగుతుందా? అన్న అనుమానాలు మాత్రం తీరడం లేదు. ఎందుకంటే గనుల రంగంలో వృద్ధిరేటు 0.2 శాతంగానే ఉండగా, విద్యుదుత్పత్తి 0.5 శాతంతోనే సరిపెట్టింది. తయారీలో మాత్రమే 3.9 శాతం ఉత్పాదకత రేటు కనిపిస్తున్నది. అంతేగాక క్యాపిటల్ గూడ్స్ విభాగం కార్యకలాపాలు మైనస్ 2.8 శాతంగానే ఉన్నాయి. ఇతర రంగాల్లోనూ గతంతో పోల్చితే వృద్ధి బాగా తగ్గింది. ఇక నిరుడు సెప్టెంబర్‌లో ఐఐపీ 6.4 శాతంగా ఉండటం గమనార్హం.

## ఆహార ధరల సెగ

పెరుగుతున్న ఆహారోత్పత్తుల ధరలు.. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నాయి. ఈ ఏడాది జూలైలో తగ్గినట్టే తగ్గి మళ్లీ వరుసగా ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతూపోయింది. ఈ నేపథ్యంలోనే అక్టోబర్‌లో వినియోగదారుల ఆహార ధరల సూచీ (సీఎఫ్‌పీఐ) ఒక్కసారిగా 10.87 శాతానికి చేరింది. అంతకుముందు నెల సెప్టెంబర్‌లో ఇది 9.24 శాతంగా ఉండగా, గత ఏడాది అక్టోబర్‌లో 6.61 శాతంగానే ఉన్నది. దీనికి తగ్గట్టే సీపీఐలోనూ పెరుగుదల చోటుచేసుకున్నది. ఇక నగర, పట్టణ ప్రాంతాలతో పోల్చితే గ్రామాల్లోనే ద్రవ్యోల్బణం సెగ ఎక్కువగా కనిపిస్తున్నట్టు ఎన్ఎస్‌వో చెప్తున్నది. గత నెలలో గ్రామీణ ద్రవ్యోల్బణం రేటు 6.68 శాతంగా, పట్టణ ద్రవ్యోల్బణం రేటు 5.62 శాతంగా నమోదయ్యాయి.

## భెల్ చేతికి టీఎస్‌టీపీపీ ప్రాజెక్ట్



న్యూఢిల్లీ, నవంబర్ 12: ప్రభుత్వ రంగ ఇంజినీరింగ్ దిగ్గజం భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్ లేదా భెల్)కు జాతీయ బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి సంస్థ (ఎన్టీపీసీ) నుంచి తెలంగాణ ప్రాజెక్టు దక్కింది. 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న తెలంగాణ సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ (టీఎస్‌టీపీపీ) ఏర్పాటులో ఎన్టీపీసీతో కలిసి పనిచేయబోతున్నట్టు మంగళవారం ఓ ప్రకటనలో భెల్ తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం నిర్వహించిన బిడ్డింగ్‌లో బీహెచ్‌ఈఎల్ అగ్రభాగాన నిలిచి విజయం సాధించింది. కాగా, ఎన్టీపీసీతో కుదిరిన ఒప్పందం కింద ప్లాంట్ డిజైన్, ఇంజినీరింగ్, నిర్మాణ తదితర పనులను భెల్ అందిస్తుంది. ఇప్పటికే ప్రధాన ప్లాంట్ నిర్మాణం కోసం కనీస ఇంజినీరింగ్ పనుల్ని మొదలుపెట్టాలంటూ ఎన్టీపీసీ నుంచి లిమిటెడ్ నోటీస్ టు ప్రొసీడ్ (ఎల్ఎన్‌టీపీ)ను సైతం భెల్ అందుకున్నది. ఇదిలావుంటే 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 3 ప్లాంట్లతో ఈ రెండో దశ ప్రాజెక్టు రూపుదిద్దుకోనున్నది. మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో తొలి దశ కింద రెండు 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంట్లున్నాయి. వీటిలో ప్రస్తుతం ఉత్పత్తి కూడా జరుగుతున్నది. కాగా, రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం పూర్తిగా తెలంగాణ అవసరాల కోసం ఈ 4వేల మెగావాట్ల ప్రాజెక్టును కేటాయించారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ ఆవరణలో ఈ టీఎస్‌టీపీపీని తెస్తున్నారు. ఇటీవలే ఎన్టీపీసీ కార్పొరేట్ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో రెండో దశ ప్లాంట్ నిర్మాణం కోసం రూ.29,344.85 కోట్ల అంచనా పెట్టుబడికి ఆమోదం లభించింది. దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ ఏర్పాటుచేస్తున్న థర్మల్ పవర్ ప్లాంట్లలో 57 శాతం బీహెచ్‌ఈఎల్ భాగస్వామ్యంతోనే పూర్తవుతున్నాయి. ఈ క్రమంలో టీఎస్‌టీపీపీ ప్రాజెక్టు ఇరు సంస్థల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నది.

## హైదరాబాద్‌లో గ్లోబల్ లాజిక్ సెంటర్

హైదరాబాద్, నవంబర్ 12: హిటాచీ గ్రూపునకు చెందిన డిజిటల్ ఇంజినీరింగ్ సంస్థ గ్లోబల్‌లాజిక్..హైదరాబాద్‌లో నూతన డెలివరీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. 600 మంది ఇంజినీర్లు కెపాసిటీ సామర్థ్యం కలిగిన ఈ డెలివరీ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఐటీ హబ్‌గా కొనసాగుతున్న హైదరాబాద్‌లోకి మరో గ్లోబల్ సంస్థ డెలివరీ సెంటర్‌ను ప్రారంభించిందని, తెలంగాణకు ఇది మరో మైలురాయి వంటిదని, డిజిటల్ ఇన్నోవేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా రాష్ట్రం ఎదుగుతున్నదన్నారు. ప్రస్తుతం నగరంలో 220 జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు) ఉన్నాయన్నారు. వచ్చే మూడేండ్లకాలంలో ఈ డెలివరీ సెంటర్ సామర్థ్యం 2 వేలకు పెంచుకోనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.



## 78 వేల దిగువకు పసిడి

**• ఒకేరోజు 1,750 తగ్గిన తులం ధర**

న్యూఢిల్లీ, నవంబర్ 12: బంగారం క్రమంగా దిగొస్తున్నది. రికార్డు స్థాయికి ధరలు చేరుకోవడంతో కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వరుసగా రెండోరోజు మంగళవారం పుత్తడి భారీగా దిగొచ్చింది. దేశీయంగా డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండటం, గ్లోబల్ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం ప్యూరిటీ కలిగిన తులం బంగారం ధర రూ.1,750 తగ్గి రూ.77,800కి దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.79,550గా ఉన్నది. 99.5 క్యారెట్ ధర రూ.1,750 తగ్గి రూ.77,400కి తగ్గింది. ఇటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ తులం బంగారం ధర రూ.1,470 తగ్గి రూ.77,290కి దిగొచ్చింది.

#### భారీగా తగ్గిన వెండి

బంగారంతోపాటు వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో ఢిల్లీలో కిలో వెండి రూ.2,700 తగ్గి రూ.91,300కి తగ్గింది. అంతకుముందు ఇది రూ.94 వేలుగా ఉన్నది. ఇటు హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రూ.2 వేలు తగ్గి రూ.1.02 లక్షల నుంచి లక్ష రూపాయలకు దిగింది.



## రుణాల చెల్లింపుల్లో ఎంటీఎన్ఎల్ విఫలం

న్యూఢిల్లీ, నవంబర్ 12: ఎంటీఎన్ఎల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రుణాల చెల్లింపుల్లో సంస్థ విఫలమైంది. పలు బ్యాంకుల వద్ద తీసుకున్న రూ.5,492 కోట్ల రుణంతోపాటు రూ.234.28 కోట్లు వడ్డీ కలుపుకొని రూ.5,726.29 కోట్ల రుణాలు చెల్లింపుల్లో విఫలమైంది. ఈ విషయాన్ని సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ప్రస్తుతం సంస్థకు రూ.32,097.28 కోట్ల రుణాలు ఉన్నాయి. కంపెనీ కన్సాలిడేటెడ్ రూ.798 కోట్ల ఆదాయంతో పోలిస్తే 40 రెట్ల అధికంగా రుణాలు ఉన్నాయి.

## మార్కెట్లు నేలచూపులు

### 5 లక్షల కోట్ల సంపద ఆవిరి

ముంబై, నవంబర్ 12: దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనుకావడంతోపాటు దేశీయంగా బ్యాంకింగ్, పవర్, వాహన రంగ షేర్ల క్రయ విక్రయాలు జోరుగాసాగడంతో సూచీలు ఒక్క శాతానికి పైగా నష్టపోయాయి. వరుసగా ఐదు రోజులుగా భారీగా లాభపడిన సూచీలు మంగళవారం అంతే వేగంతో నష్టపోయాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలకు మధ్యాహ్నం తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 950 పాయింట్ల స్థాయిలో నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 820.97 పాయింట్లు లేదా 1.03 శాతం కోల్పోయి 78,675 వద్దస్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 257.85 పాయింట్లు లేదా 1.07 శాతం కోల్పోయి 23,883.45 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లు భారీ నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటల్ రూ.5,29,525.42 కోట్లు కరిగిపోయి రూ.4,37,24,546.57 కోట్లు(5.18 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది.



## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

**మేయర్ గుండు సుధారాణి**

వరంగల్, నవంబర్ 12 : ప్రాధాన్యతా క్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి 15వ ఆర్థిక సంఘం, సాధారణ, వరద నష్టం, గ్రీన్ ఫండ్, ఎస్సీ సబ్ ప్లాన్, స్మార్ట్‌సిటీ నిధులతో చేపట్టిన వివిధ నియోజకవర్గాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు సూచించిన వీలీన గ్రామాల్లో మౌలిక వసతులు, జంక్షన్లు, శ్మశాన వాటికలు, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతిపాదించిన పనులకు వెంటనే టెండర్ ప్రక్రియను చేపట్టాలని అన్నారు. టెండర్లు పూర్తయినప్పటికి పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను తొలగించి ఇతరులతో పనులు చేయించాలని అన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.


కమిషనర్ వాకడేతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేస్తున్న మేయర్ గుండు సుధారాణి

## కొడకండ్లలో సినిమా షూటింగ్ ప్రారంభం

కొడకండ్ల, నవంబర్ 12 : మండల కేంద్రంలోని రాజరాజేశ్వరదేవి ఆలయంలో మంగళవారం సినిమా షూటింగ్ ప్రారంభించారు. పాలకుర్తి నృసింహ గౌతమ్‌శర్మ ఆధ్వర్యంలో చిత్ర యూనిట్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శకుడు నరసింహ మాట్లాడుతూ సినిమా టైటిల్ ప్రభుత్వ సారాయి దుకాణం పేరున చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బిగ్‌బాస్ ఫేమ్ బోలే షావలి క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. సినిమా చిత్రీకరణ పలు గ్రామాల్లో ఉంటుందని దర్శకుడు వివరించారు. నటీనటులు మాలిక్, దేవుని నరేశ్‌గౌడ్, విజయ రంగ రాజన్, పృథ్వీరాజ్, తిలక్ సదన్, పరిగి నరేశ్‌గౌడ్, ఎడ్ల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సినిమా యూనిట్

## ఆధునిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 12 : ఆధునిక పద్ధతుల్లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ అజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆద్య ఆసుపత్రిలో 19 ఏళ్ల యువతి కడుపునొప్పితో ఆసుపత్రికి రాగా వైద్య పరీక్షలు చేశారు. స్కానింగ్ ద్వారా ఓవేరియన్ సిస్ట్ ఉన్నట్లు డాక్టర్లు నిర్ధారించారు. రోగికి చిన్న వయసు కావడంతో ఆపరేషన్ మరక కనిపించకుండా, రక్తస్రావం లేకుండా త్వరగా నయమయ్యేందుకు లాప్రోస్కోపిక్ ద్వారా సిస్ట్‌ను తొలగించినట్లు ఆపరేషన్ చేసిన డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్‌లోనే ఇలాంటి ఆపరేషన్ నిర్వహించడం ఇదే మొదటిసారి అని వివరించారు. తక్కువ ఫీజుతో సర్జరీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శశిధర్, శ్రీవాణి పాల్గొన్నారు.


ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు.

## ప్రమాదవశాత్తు వరిగడ్డి దగ్ధం

రఘునాథపల్లి, నవంబర్ 12: విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్‌లోని వరిగడ్డి దగ్ధమైన ఘటన మండలంలోని వెల్దిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దాసన్నగూడెం గ్రామానికి చెందిన జేరిపోతుల నగేశ్, నకీర్త అనిల్ మంగళవారం వెల్ది నుంచి దాసన్నగూడేనికి ట్రాక్టర్‌లో వరిగడ్డి తరలిస్తున్నారు. ఈ క్రమంలో గడ్డికి విద్యుత్ తీగలు తగిలి మంటలు లేచాయి. గమనించిన స్థానికులు పోలీసులతోపాటు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా వారొచ్చి మంటలను ఆర్పివేశారు. ఎస్సై నరేశ్‌యాదవ్ మాట్లాడుతూ ట్రాక్టర్‌లో వరి గడ్డిని సామర్థ్యానికి మించి తీసుకెళ్లొద్దని సూచించారు.

## ఎల్లాపూర్ శివారులో భారీ చోరీ

హసన్‌పర్తి, నవంబర్ 12: మండలంలోని ఎల్లాపూర్ శివారులో భారీ చోరీ జరిగింది. సీఐ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లికి చెందిన పోలు రాజేశ్(30) ఎల్లాపూర్ శివారులోని బాహుపేట క్రాస్ వద్ద గంగారపు చిరంజీవి ఇంట్లో 18 రోజుల నుంచి అద్దెకుంటున్నాడు. ఈనెల 6 తేదీన ప్రమాదవశాత్తు రాజేశ్ బావమరిది రాజ్‌కుమార్ ఎడుమ కాలుకు గాయం కాగా హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లగా చికిత్స అనంతరం 11 తేదీన డిశ్చార్జ్ చేశారు. అనంతరం పోలు రాజేశ్ అద్దెకుంటున్న ఇంటికి వచ్చే సరికి గేటు తీసి మెయిన్ డోర్ వద్దకు వెళ్లగా తాళం వేసిన కొక్కి స్క్రూలు తీసి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని 4.5 తులాల బంగారం, రూ. 10 లక్షల నగదును దుండగులు చోరీ చేశారు. దీంతో రాజేశ్ హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా, చోరీ జరిగిన ప్రదేశాన్ని మంగళవారం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ తిరుమల్ పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ చేరాలు, ఎస్సై దేవేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


కాలేజీలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెట్లు తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

## ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెట్ల తొలగింపు

**'నమస్తే' కథనానికి స్పందన**

శాయంపేట, నవంబర్ 12: శాయంపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారడంతో అధికారులు ఎట్టకేలకు స్పందించారు. 'ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్' శీర్షికన నమస్తేలో కథనం ప్రచురితమైంది. దీనికి మండల విద్యుత్ శాఖ ఏఈ చందులాల్ స్పందించారు. కళాశాలలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు చెట్ల తాకుతూ ప్రమాదకరంగా మారింది. స్తంభం వంగిపోయింది. ఈ నేపథ్యంలో ఏఈ సిబ్బందితోకలిసి వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. కంచెలోపల ట్రాన్స్‌ఫార్మర్‌కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించారు. చుట్టున్న కంచె వరకు ఎలాంటి చెట్లు లేకుండా చర్యలు చేపట్టారు. అలాగే శాయంపేట టౌన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి చుట్టు చెట్లు లేకుండా మంగళవారం కొట్టించినట్లు ఏఈ చందులాల్ చెప్పారు.

## కాంగ్రెస్ నేత లైంగిక వేధింపులు


**పాలకుర్తి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి ..**

పాలకుర్తి, నవంబర్ 12: మండలంలోని ఓ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కామాంధుడిగా మారిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సదరు కాంగ్రెస్ నాయకుడు అదే గ్రామానికి చెందిన ఓ మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. సదరు మహిళ ఈ విషయాన్ని తన బంధువులకు చెప్పడంతో వెలుగులోకి వచ్చింది. గ్రామంలోనే ఆ నాయకుడు సదరు మహిళతో రాజీ కుదుర్చుకున్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లో కామాంధుడు అంటూ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఎవరా ఆ కాంగ్రెస్ నాయకుడని మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## జపాన్‌లో మహాత్మా గాంధీకి నివాళి

న్యూ శాయంపేట, నవంబర్ 12: జపాన్ దేశ పర్యటనలో భాగంగా మంగళవారం టోక్యో లోని మహాత్మా గాంధీ విగ్రహానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర శాసనస భాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, లెజిస్లేచర్ సెక్రటరీ డాక్టర్ వీ నరసింహాచార్యులు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ లెజిస్లేచర్ బృందం స్టడీ టూర్‌లో భాగంగా ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వీరు న్యూజిలాండ్, జపాన్ దేశాన్ని సందర్శించారు.


మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తున్న బండా ప్రకాశ్

విజయవంతమైన 48వ రోజు
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.30,3.00,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.00PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.20PM
రాధిక 70 ఎంఎం ఎ/సి - వరంగల్
SVC తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
లలితామహల్ 70 ఎంఎం ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మహబూబ్‌నగర్

BLOCKBUSTER నేడే చూడండి

శ్రీసాయిరాజ 70 ఎంఎం ఎ/సి - ముషీరాబాద్ 11.30,2.30
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.15PM
PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట 8.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 1.35PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.00,10.55
PVR గలేరియా - పంజాగుట్ట 2.10,7.55
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 4.40,10.40
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.35PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 8.00PM
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 8.00PM
PVR PRISM మాల్-గచ్చిబౌలి 11.00PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.30PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.20,7.40
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 2.00PM
INOX సత్యనెక్సిస్ మాల్స్ - కవాడిగూడ 5.05,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.35PM
AMR ఎఎంఆర్- మౌలాలి 4.45PM
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 4.30PM
MOVIETIME స్కైమాల్-సనత్‌నగర్ 1.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 5.15PM
Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి 7.40PM
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 11.00PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.50PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 11.10PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 4.50PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 4.30PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.30PM
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 5.10PM
లక్ష్మినరసింహ- మియాపూర్ 4.05PM
ASIAN సినీ స్క్వేర్ -ఉప్పల్ 7.45PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 4.25PM
AMB ఎఎంబి ఎ/సి -గచ్చిబౌలి 7.05PM
PRASADS ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,8.20PM
అపర్ణసినిమాస్- నల్లగండ్ల 5.05PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 4.25PM
లక్ష్మీకళ - మూసాపేట్ 6.20PM
సినీమార్ట్- ఆర్.సి.పురం 10.45PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.30PM
GPR జిపిఆర్-కూకట్‌పల్లి 1.15PM
సిఎన్ఎన్ గెలాక్సీ - ఖమ్మం, వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల, రుక్మిణి - సంగారెడ్డి, సినీమ్యాక్స్ - మెదక్, శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP